ప్రజాశక్తి
మంగళవారం 23 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

చీమకుర్తిలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

వెలిగొండ పూర్తి చేయకుండా

ఇన్నాళ్లూ గాడిదలు కాశారా?

న్యాయ యాత్రలో ఏపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

7లో

ఊపందుకున్న నామినేషన్లు

- జిల్లాలో మంత్రి సహా సీనియర్ నేతలు దాఖలు
- ఒంగోలు, దర్శి, పర్చూరు, కొండపిలో అభ్యర్థుల భారీ ర్యాలీలు

మాట్లాడుతున్న ఏలూరి

ఎమ్మెల్యే ఏలూరి నామినేషన్ సందర్భంగా పర్చూరులో భారీ ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో నామినేషన్లు ఊపందుకున్నాయి. సోమవారం నాడు మంత్రి సురేష్, సీనియర్ నేతలు ప్రధాన పార్టీల నుంచి అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహిం చారు. భారీగా సమీకరణలు చేశారు. అభిమానులు, కార్య కర్తలు నామినేషన్ల కార్యక్రమాలకు భారీగా తరలివచ్చారు. నియోజకవర్గ కేంద్రాలు కిటకిటలాడాయి. ఒంగోలులో వైసిపి అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డితో కలిసి వెళ్లి నామినేషన్ పత్రాలు అందజేశారు. పర్చూరు నియోజకవర్గంలో తెలుగు దేశం అభ్యర్థి ఏలూరి ▶ 2లో

నామినేషన్ వేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

నామినేషన్ వేస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

లక్ష్య ఛేదనలో తప్పని గురి.. "నిర్మల" విద్యార్థుల విజయభేరి
SSC 2023-24 Results
594/600 Shaik Dilshad Banu H.T.No.: 2417100947
593/600 Alla Manogna H.T.No.: 2417101437
590/600 Chennupati Dathri Chowdary H.T.No.: 2417100649
589/600 Rupakula Ananya H.T.No.: 2417100857
589/600 Shaik Ayesha H.T.No.: 2417102977
588/600 Cherukuri Bhuvana Sri H.T.No.: 2417102509
587/600 Sk.Mohammad Luqman Saheb H.T.No.: 2417102281
586/600 Malladi V N S Sai Akshitha H.T.No.: 2417102621
585/600 Cheemalamarri Srinath H.T.No.: 2417101853
583/600 Sriramaneni Srivatsav Chowdary H.T.No.: 2417101467
581/600 Kambhampati Pranav H.T.No.: 2417101259
581/600 Thirumalaraju Venkata Mounika H.T.No.: 2417101373
581/600 Bhuma Hasini H.T.No.: 2417101375
581/600 Sarvepalli Hasini H.T.No.: 2417101799
580/600 Cheemala Thanmayee Sivanee H.T.No.: 2417100191
580/600 Kurapati Sirimalli H.T.No.: 2417101541
590 పైగా మార్కులు సాధించిన వారు 3
580 పైగా మార్కులు సాధించిన వారు 16
570 పైగా మార్కులు సాధించిన వారు 30
560 పైగా మార్కులు సాధించిన వారు 44
550 పైగా మార్కులు సాధించిన వారు 50
500 పైగా మార్కులు సాధించిన వారు 104
పరీక్షకు హాజరైన వారు : 154 మంది
ఉత్తీర్ణత సాధించిన వారు : 154 మంది
NUMBER OF STUDENTS 100% PASS APPEARED: 154
బస్సు సౌకర్యం కలదు
అడ్మిషన్లు జరుగుచున్నవి
స్కూల్ పునః ప్రారంభం: 12-06-2024
YOU DARE TO DREAM - WE CARE TO ACHIEVE
NIRMALA SCHOOLS
Recognised by the Govt. of A.P. Nursery to X Class
NIRMALA HIGH SCHOOL
OLYMPIAD CAMPUS A.C
Lawyerpet, Near Umamaheswara College
ONGOLE. Tel : (08592) 235333, 9247003004
NIRMALA U.P. SCHOOL
CONCEPT CAMPUS
Nirmal Nagar, Near GSR Apartment
ONGOLE. Tel : (08592) 230355, 9247003456

'పది'లో 'ప్రైవేట్' విద్యార్థుల ప్రతిభ ▶ 8లో

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి ▶ 8లో

స్కూటర్‌ను ఢీకొన్న లారీ
అమ్మమ్మ, మనవరాలు మృతి ▶ 3లో

చోరీ కేసులో నిందితుడు ఆత్మహత్య ▶ 3లో

అంత్యక్రియలు

కీ॥శే॥ మాగుంట విజయ్ రెడ్డి గారు
ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు కీ॥శే॥ మాగుంట సుబ్బరామ రెడ్డి - శ్రీమతి మాగుంట పార్వతమ్మ గార్ల కుమారుడు మాగుంట విజయ్ రెడ్డి గారు (విజయ్ బాబు)
ఏప్రిల్ 22వ తేది సోమవారం తెల్లవారుజామున పరమపదించారు.
అంతిమ సంస్కారాలు ఏప్రిల్ 23వ తేది మంగళవారం మ॥ గం॥ 2.45 ని॥లకు నెల్లూరు - సరస్వతి నగర్ లోని వారి స్వగృహంనందు నిర్వహించబడును
అంతిమయాత్ర ఏప్రిల్ 23వ తేది మంగళవారం సా॥ గం॥ 4.45 ని॥లకు నెల్లూరు - సరస్వతి నగర్‌లోని కీ॥శే॥ మాగుంట సుబ్బరామరెడ్డి వారి స్వగృహము నుండి బయలుదేరును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.
: కుటుంబ సభ్యులు :
మాగుంట పార్వతమ్మ (తల్లి)
మాగుంట మమత (భార్య)
మాగుంట సుబ్బరామ్ రెడ్డి (కుమారుడు)
ఆనం శివకుమార్ రెడ్డి (బావ)
ఆనం సుమాలిని (అక్క)
మాగుంట శ్రీనివాసులు రెడ్డి
పార్లమెంట్ సభ్యులు, ఒంగోలు
మాగుంట కిరణ్ రెడ్డి
మాగుంట రాఘవ రెడ్డి
మాగుంట నిఖిల్ రెడ్డి

కోలాహలంగా బాలినేని శ్రీనివాసరెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వైసిపి ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా ఒంగోలు నగరంలో భారీ ప్రదర్శన చేపట్టారు. కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ నుంచి చర్చి సెంటర్ సమీపం వరకు ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఓపెన్ టాప్ వ్యాన్ మీద నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చేవిరెడ్డి బాస్కర్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. దారి పొడవునా బాలినేని శ్రీనివాసరెడ్డికి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. భారీ క్రేన్‌లు ఏర్పాటు చేసి పూల దండలు వేశారు. దారి వెంట బాలినేని మీద పార్టీ కార్యకర్తలు పూలవర్షం కురిపించారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, డిజె శబ్దాలతో ప్రదర్శన సందడిగా సాగింది.

బాలినేని నామినేషన్ సందర్భంగా ఒంగోలులో భారీ ర్యాలీ

బాలినేని శ్రీనివాసరెడ్డి కుమారుడు ప్రణీత్‌రెడ్డి, కోడలు శ్రీ కావ్య, నగర మేయర్ గంగాడ సుజాత, ఎంఎల్‌సి పోతుల సునీత, సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్ బాబు బాలినేని వెంట ఆర్డీఓ కార్యాలయానికి వచ్చారు. ఉదయం సుమారు 11.30 గంటల ప్రాంతంలో బాలినేని శ్రీనివాసరెడ్డి ఆయన నామినేషన్ పత్రాలను ఒంగోలు ఆర్డీఓ, రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డికి అందజేశారు. బాలినేని శ్రీనివాసరెడ్డి కుమారుడు ప్రణీత్‌రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసిన అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డి మీడియా పాయింట్‌లో విలేకర్లతో మాట్లాడారు. తాను ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే చివరిసారిఅని, తనను ఈ ధఫా ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అన్ని స్థానాల్లో వైసిపి అభ్యర్థులు విజయం సాధిస్తారని బాలినేని ధీమా వ్యక్తం చేశారు.

ఊపందుకున్న నామినేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

సాంబశివరావు మార్టూరులోని తన క్యాంపు కార్యాలయం నుంచే ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. మధ్యలో అడుగడుగునా గ్రామాల్లో ఆయనకు స్వాగతాలు పలికారు. పర్చూరు చేరుకొని అక్కడ నామినేషన్ వేశారు. కార్యకర్తలు పెద్దసంఖ్యలో నామినేషన్‌కు హాజరయ్యారు. పర్చూరు తెలుగుదేశం అభిమానులతో కిక్కిరిసిపోయింది. దర్శిలో తెలుగుదేశం అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి తన బాబాయి గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎమ్మెల్యే పాపారావుతో కలిసి వెళ్లి నామినేషన్ వేశారు. దర్శి పట్టణానికి నామినేషన్ సందర్భంగా గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. కొండపిలో మంత్రి ఆదిమూలపు సురేష్ నామినేషన్ వేశారు. శింగరాయకొండ నుంచే ఆయన ర్యాలీగా కొండపికి చేరుకుని అక్కడ పార్టీ నేతలతో కలిసి నామినేషన్ వేశారు. మార్కాపురంలో వైసిపి అభ్యర్థిగా అన్నా రాంబాబు, టిడిపి అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ తరపున యర్రగొండపాలెంలో బూదాల అజితారావు, మార్కాపురంలో షేక్ సైదా నామినేషన్ దాఖలు చేశారు. ఇంకా పలువురు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు.

టీడీపీలో చేరిన వారితో అశోక్‌రెడ్డి

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్‌ఛార్జి ముత్తు ముల అశోక్ రెడ్డి సమక్షంలో బేస్తవారిపేటకు చెందిన పట్టణ అధ్యక్షుడు దూదేకుల సైదులు ఆధ్వర్యంలో బేస్తవారిపేటలోని 14వ వార్డుకు చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన దార్ల బాబు, గుళ్ల నాగరాజు, నూలి వెంకటేశ్వర్లు, గుళ్ల దేవదాసు, బండి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్‌తో పేదలకు వెలుగు: కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

టీడీపీ అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద, మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నింపుతాయని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని బోయినవారిపాలెంలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమానికి గ్రామ ప్రజలు కొండయ్యకు పూలదండలతో ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ మాట్లాడారు. వైసీపీకి ఒక్కసారి ఓటు వేసి అన్ని విధాలుగా తీవ్రంగా నష్టపోయారని, మరోసారి ఆ పొరపాటు చేయవద్దని అన్నారు. అదే విధంగా కొండయ్య తనయుడు మహేంద్రనాథ్ బుర్లవారిపాలెంలో పర్యటించగా 50 కుటుంబాలు ను టిడిపికి మద్దతు ఇవ్వటంతో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిద్దలూరులో ఐదు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా గిద్దలూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఐదుగురు నామినేషన్ దాఖలు చేసినట్లు అర్ఓ డి నాగజ్యోతి తెలిపారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా వీరంరెడ్డి ఉషారాణి, పర్షినేని వెంకటేశ్వర్లు, వరికుంట్ల ప్రసాద్, బట్టపోతుల ఓబులేష్, టీడీపీ అభ్యర్థి ముత్తుముల పుష్పలీల నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు అర్ఓ తెలిపారు.

CHANGE OF NAME AND DATE OF BIRTH

I, (OLD NAME) **GURUVAIAH,** Father of No.**15329640X** Rank:HAV Name: **BHARATHA KUMAR CHEKODDI,** Resident of Pesident of 1-30, Jayarampuram Village, Yellupalle Post,Giddalur Taluq, Prakasam District, Andhra Pradesh State, Pin: 523 357,have changed my name to (NEW NAME) **CHEKODDI GURAVAIAH** and his Date of Birth as **01-07-1943** to **01-01-1956**.vide affidavit dated 22-04-2024 Sworn before Notary **SHAIK YASIN BASHA, GIDDALUR,** Prakasam District,

CHANGE OF NAME AND DATE OF BIRTH

I, (OLD NAME) **PULLAMMA,** Mother of No.**15329640X** Rank: **HAV** Name: **BHARATHA KUMAR CHEKODDI,** Resident of Pesident of 1-30, Jayarampuram Village, Yellupalle Post, Giddalur Taluq, Prakasam District, Andhra Pradesh State, Pin: 523 357, have changed my name to (NEW NAME) **CHEKODDI PULLAMMA** and her Date of Birth as **01-01-1953** to **01-01-1961.** vide affidavit dated 22-04-2024 Sworn before Notary SHAIK YASIN BASHA, GIDDALUR, PRAKASAM DISTRICT.

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి : ఒంగోలు వారి కోర్టులో

E.P.No. 9/2021 In O.S.No. 72/2018

Between:

బత్తిని వెంకట గురుమూర్తి ...**D.H.R.**

And

వరద రాధాకృష్ణ ...**J.D.R.**

To

వరద రాధ కృష్ణయ్య, తండ్రి వి.వి. రమణయ్య, గ్రానైట్ వ్యాపారము, నివాసము గానుగపాలెం, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ E.P. లో మీరు JDR అయివున్నారు. పై నెంబరు E.P. మీ యొక్క ఎరన్ లీవ్ శాలరి ఎటాచ్ చేయమని మీకు నోటీసు చేరని కారణంగా కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా E.P.No. 9/2021 లో నోటీసు జారీ చేయమని కోర్టువారు ఆర్డర్ చేసియున్నారు. కావున మీరు ది. 3.05.2024 ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమందు E.P. తీర్మానించబడునని తెలియ పరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు | ఇట్లు
23-4-24 | నాగిశెట్టి మోహన్‌దాస్
మామిడాల మనోహర్
అడ్వకేట్స్, ఒంగోలు

నామినేషన్ వేస్తున్న కరణం వెంకటేష్

చీరాలలో 9 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-చీరాల

ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణలో సోమవారం ఆయా అభ్యర్థుల నుంచి మొత్తం 9 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఆర్డీవో తెలిపారు. వైసీపీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య, వైసీపీ డమ్మీ అభ్యర్థిగా కరణం బలరామకృష్ణమూర్తి, స్వతంత్ర అభ్యర్థిగా పోలిశెట్టి శ్రీనివాసరావు, బహుజన సమాజ్ పార్టీ నుంచి కాటి మార్క్, స్వతంత్ర అభ్యర్థిగా తేళ్ల రాంబాబు, తెలుగుదేశం పార్టీ డమ్మీ అభ్యర్థిగా బాలకొండమ్మ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి ఆమంచి కృష్ణ మోహన్, రిఫార్మ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి తన్నీరు విజయ్ వారి వారి నామినేషన్‌లను దాఖలు చేశారు.

మహారాజశ్రీ
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE
A.R.C. NO 04/2024

CCKR. Chits &Finance (P) LTD, Ongole (వాది తరపున Asst Manager, Y Ramana Reddy) ...వాది

వర్సెస్

Shaik khadar Shareef & 4 Others ...ప్రతివాదులు

దావా సమన్లు

To
Opp2
Shaik khadar basha S/o. khadarVali, Line men, IDNo. 00007477, section office (o) A.P.C.P.D.C.L, kuruchedu (po&md), Prakasam district.
Opp5
Shaik khadar basha S/o. Abdul Rasheed Basha, Veterinary asst, Veterinary Dispensary, Pamuru (po&md), prakasam district.

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 17.05.2024 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది
వాయిదాతేది :17.05.2024

// Order by //
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

మహారాజశ్రీ
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE
A.R.C. NO 03/2024

CCKR. Chits &Finance (P) LTD, Ongole (వాది తరపున Asst Manager, Y Ramana Reddy) ...వాది

వర్సెస్

Poluka Nagaraju & 3 Others ...ప్రతివాదులు

దావా సమన్లు

To
Opp2
Moduguri srinivasulu, S/o Obulesu, S.G Teacher, M.P.P.school, Ayyambotlapalli (Po&V), Yerragondapalem (md), Prakasam district
Opp4
Shaik karimulla, S/o madar Vali, office sub-ordinate,D.E.O. office, Prakasam Bhavan, Ongole, Prakasam district.

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు. కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 17.05.2024 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది
వాయిదాతేది :17.05.2024

// Order by //
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

మహారాజశ్రీ
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE
A.R.C. NO 06/2024

CCKR. Chits &Finance (P) LTD, Ongole (వాది తరపున Asst Manager, Y Ramana Reddy) ...వాది

వర్సెస్

Vellampalli Anjaneyulu & 2 Others ...ప్రతివాదులు

దావా సమన్లు

To
Opp1
Vellampalli Anjaneyulu, S/O Anjaneyulu, Shift operator, A.P.C.P.D.C.L, Marella (po&v) Mundlamuru (MD) Prakasam District.
Opp3
Marella Bala Raju, S/o venkateswarlu, junior Line man, Grade 2, section office (o), A.P.C.P.D.C.L, Marella (Po&V), Mundlamuru (Md), Prakasam District.

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 17.05.2024 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది
వాయిదాతేది :17.05.2024

// Order by //
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

మహారాజశ్రీ
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE
A.R.C. NO 08/2024

CCKR. Chits &Finance (P) LTD, Ongole (వాది తరపున Asst Manager, Y Ramana Reddy) ...వాది

వర్సెస్

Gunnam Maha Lakshmi & 2 Others ...ప్రతివాదులు

దావా సమన్లు

To
Opp1
Gunnam Maha Lakshmi D/O Adi narayana staff nurse, Govt Genaral hospital (RIMS) Ongole, Prakasam District.
Opp3
Kunchala Padmavathi D/O Ankamma, M.P. Health Asst (f), Govt, Genaral hospital (RIMS), Ongole, Prakasam District.

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు. కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 17.05.2024 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది
వాయిదాతేది :17.05.2024

// Order by //
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

ప్రజాశక్తి
మంగళవారం 23 ఏప్రిల్ 2024

టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ ఒకటో వార్డు పరిధిలోని 30 కుటుంబాల వారు కేశవ ఆధ్వర్యంలో సోమవారం టిడిపిలో చేరాయి. టిడిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, చింతలపూడి తిరుపాలు, తమ్మినేని వెంకట్ రెడ్డి, పల్లా మాలకొండయ్య,ఈర్ల విజయరామరాజు, పాలూరి సత్యం, ఈదర రవికుమార్, చిలకపాటి లక్ష్మయ్య, షేక్ నజ్మొద్దీన్, నారాయణమ్మ పాల్గొన్నారు.

కొనకనమిట్లలో...

కొనకనమిట్ల : మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో 30 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. టిడిపి మార్కాపురం నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

శింగరాయకొండలో..

శింగరాయకొండ : మండల పరిధిలోని ఊళ్లపాలెం అంబేద్కర్ నగర్ వాసులు. సోమరాజు పల్లి పంచాయతీ పరిధిలోని నర్రవారిపాలెం నర్రవారి పాలెంకు చెందిన పలువురు టిడిపిలో చేశారు. కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బాయిరెడ్డి, మురళి, కానాల బాలాజీ, చైతన్య, రాంబాబు, వేల్పుల సుధాకర్ పాల్గొన్నారు.

హనుమంతునిపాడులో..

హనుమంతునిపాడు : మండల పరిధిలోని వీర రామపురం, గురువారెడ్డిపల్లి, మిట్టపాలెం గ్రామాలకు చెందిన 41 కుటుంబాల వారు టిడిపిలో చేశారు. టిడిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరారు. డాక్టర్ ఉగ్ర వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నాయకులు గాయం తిరుపతిరెడ్డి, చావలి వెంకటేశ్వర్లు, దొడ్డి చింతల సర్పంచి సానికొమ్ము బ్రహ్మారెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, గంగిరెడ్డి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బి.ఫారం అందుకున్న బూచేపల్లి

దర్శి : వైసిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సోమవారం బి.ఫారం అందజేశారు. తనకు బి.ఫారం అందజేసినందుకు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొన్నారు.

99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత

హనుమంతుని పాడు : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. మొత్తం 293 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 291 మంది ఉత్తీర్ణత సాధించారు. మహమందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సవలం బ్లెస్సి 586 మార్కులు సాధించింది. ముప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి ఎస్. నరసింహారెడ్డి 571మార్కులు సాధించారు. మండలంలో 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒలు గుర్రం పెద్దిరాజు, రమణయ్య తెలిపారు.

'పది' విద్యార్థులకు అభినందనలు

కనిగిరి : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కనిగిరి మండల పరిధిలోని కొత్త ఏడువారి పల్లి జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. పరీక్షలకు 42 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. వి మధుసూదన్ రెడ్డి 583, బి.వెంకటేశ్వర్లు 577, రితిక 576 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం మహబూబ్ ముంతాజ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైంది

ప్రజాశక్తి-చీమకుర్తి

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని ఎంఇఒ శీలం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ జవహర్ పేర్కొన్నారు. చీమకుర్తి ఎంఇఒ -1 శీలం వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒ -2 కొల్లాశివాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం డిప్యూటీ డిఇఒ చంద్రమౌళి మాట్లాడుతూ శీలంవెంకటేశ్వర్లు నిబద్ధత కల్గి,ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారన్నారు. అనంతరం శీలం వెంకటేశ్వరరెడ్డి దంపతులను ఉపాధ్యాయులు, వారి మిత్రులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎంఇఒ వెంకారెడ్డి కనిగిరి ఎంఇఒ సుబ్బారావు, పొదిలి ఎంఇఒ శ్రీనివాసుల రెడ్డి, కావలి ఎంఇఒ గోవిందయ్య, ముండ్లమూరు ఎంఇఒ సుబ్బారావు, ప్రధానోపా ధ్యాయులు బండిశ్రీను,టిఎల్ కాంతారావు, మాల్యాద్రిరెడ్డి, కుమార్‌రెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, శ్రీను, వీరారెడ్డి,ఎపిటిఎఫ్ అధ్యక్షులు యాకోబు, హరిబాబు, ఎస్‌టియు అధ్యక్షురాలు పద్మ పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పామూరు : ఉపాధ్యాయ వత్తి ఎంతో గౌరవమైందని వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గాలి శ్రీహరి తెలిపారు. దుగి రఘురామయ్య ఉద్యోగ విరమణ సభ వగ్గంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రఘు రామయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేట తిరుపతిరెడ్డి, స్వర్ణలత, వెంకటసుబ్బయ్య, దావీద్ సత్యప్రసాద్, కల్పన ,సునీత, కరుణ ,సునీల్ ,వెంకటేష్ పాల్గొన్నారు.

రైజ్ కృష్ణ సాయి విద్యా సంస్థలకు

ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్

ప్రజాశక్తి-శింగరాయకొండ

టంగుటూరు మండలం వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఇంజనీరింగ్ విద్యా సంస్థలకు వివిధ విభాగాలలో బ్రైనో విజన్ వారు జాతీయ స్థాయిలో భారత్ ఎడ్యుకేషన్ ఎక్స సంస్థ అవార్డ్సను అందజేసినట్లు కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంత రావు సోమవారం తెలిపారు. అందులో భాగంగా రైజ్ కష్ణ సాయి ప్రకాశం గ్రూప్ విద్యా సంస్థలకు ఉత్తమ కాలేజీ, మరియు డాక్టర్ ఎవి భాస్కర రావు కి బీష్మాచార్య అవార్డు (ఉత్తమ ప్రిన్సిపల్) ను ప్రదానం చేసినట్లు తెలిపారు. ఎస్‌కె.జాన్ (ఇసిఇ విభాగము) ఉత్తమ అధ్యాపకుడు అవార్డు అందజేసినట్లు తెలిపారు. ఈ నెల 21 విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ లోని డాక్టర్ వైవిఎస్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యాక్రమంలో ఎపిసిటిఇ చీఫ్ కోఆర్డినేట్ ఆఫీసర్ డాక్టర్ బుద్దా చంద్రశేఖర్, ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫసర్ పివిబి డి.ప్రసాద్ రెడ్డి, నానో టెక్నాలజిస్ట్ డాక్టర్ ఎం .రామేశ్వర రావు మరియు సిట్కో హెల్త్ కేర్ ప్రవేట్ లిమిటెడ్ సిఇఒఎస్‌బి.కష్ణ ప్రసాద్, డిజి ప్రెన్యూర్ డాక్టర్ కే.విశ్వనాధ్ చేతుల మీదుగా అవార్డులు అందజేసినట్లు తెలిపారు.

అవార్డులు అందుకుంటున్న కళాశాల సిబ్బంది

'కిజిజి' విద్యార్థుల జయకేతనం

ప్రజాశక్తి-దర్శి

పదో తరగతి పరీక్ష ఫలితాల్లోకి దర్శిలోని కిజిజి పాఠశాల విద్యార్థిని అమరా సాయిహాసిని 590 మార్కులు సాధించింది. అదేవిధంగా 550కి పైగా 29 మంది విద్యార్థులు, 500 పైగా 50 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కెవి.రమణారెడ్డి తెలిపారు. ఎస్‌విఆర్ పాఠశాల విద్యార్థి అమ్మవరపు కార్తీక్ 577, పుచ్చ తేజస్విని 576, సుంకర అఖిల్‌రెడ్డి 568 మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ చింత సునీత తెలిపారు. సాంఘిక సంక్షేమ ఎస్‌సి హాస్టల్లో 107 మంది పరీక్షలు రాయగా 97 మంది ఉత్తీర్ణత సాధించినందున ఎస్‌డబ్ల్యుఒ రబియా బేగం తెలిపారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో 35 మంది పరీక్షలు రాయగా 28 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎస్.అరుణ తెలిపారు. ఆదర్శ పాఠశాలలో 83 మంది పరీక్షలు రాయిగా 80 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ అసినాబేగం తెలిపారు. జి.జనశ్రీ 574 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు.

అమరా ప్రియహాసిని

'మోడల్' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-కనిగిరి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కనిగిరిలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సష్టించారు. పరీక్షలకు మొత్తం 84 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 73 మంది ప్రథమ శ్రేణిలో, ఐదు మంది ద్వితీయ శ్రేణిలో, ఒక్కరు తతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. వెన్నపూస మన్మోహన్ 579, షేక్ నస్రిన్ 578, షేక్ షహనాజ్ 573, సానికొమ్ము వెంకట రజిత 569 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ వివి.రమణయ్య, ఎస్ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు, ఉపాధ్యాకులు అభినందించారు.

చోరీ కేసులో నిందితుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఎటిఎంల్లో డబ్బులు పెట్టే సిఎంఎస్ వాహనంలో రూ. 64 లక్షలు చోరీ చేసిన కేసులోని నిందితుడు సన్నమూరి మహేష్(23) సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండల పరిధిలోని కామేపల్లివారి పాలేనికి చెందిన సన్నమూరి మహేష్ ఇటీవలే చోరీ కేసులో బెయిల్‌పై ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన మహేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి మూడేళ్ల వయసులోనే అనారోగ్యంతో మరణించడతో తండ్రి వెంకటేశ్వర్లు మరొక వివాహం చేసుకున్నాడు. మృతుడు మహేష్‌కు అన్న ఉన్నాడు. మహేష్ ఐటిఐ చదివాడు. అనంతరం ఎంటిఎంల్లో డబ్బు పెట్టే సీఎంఎస్‌లో 2 నెలలు నుంచి పనిచేస్తున్నట్లు తెలిసింది. ఈ దొంగతనంలో తన కుటుంబ సభ్యులకు సంబంధం లేదని, సిఎంఎస్ మేనేజర్ కొండారెడ్డి ప్రోద్బలంతో తాను చోరీ చేసినట్లు మృతుడు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. స్థానిక ఎస్ఐ ఎం.దేవకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

మహేష్ (ఫైల్)

స్కూటర్‌ను ఢీకొన్న లారీ అమ్మమ్మ, మనుమరాలు మృతి

ప్రజాశక్తి- వేటపాలెం

స్కూటర్, లారీ ఢీకొన్న ఘటనలో అమ్మమ్మ, మనురాలు మృతి చెందారు. కుమార్తెకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీలోని 216 జాతీయ రహదారిపై ఐస్ ఫ్యాక్టరీ వద్ద సోమవారం రాత్రి చోటు చేసకుంది. అందిన వివరాల ప్రకారం... బాపట్లకు చెందిన బొడ్డు సుబ్బారావమ్మ (55), ఆమె కుమార్తె స్నేహలత, ఆమె మనుమరాలు ఏడాది చిన్నారితో చినగంజాం కొత్త పాలెంలో జరిగిన శుభాకార్యానికి హాజరయ్యారు. అనంతరం స్కూటీపై బాపట్లకు బయలు దేరారు. స్నేహలత స్కూటీ నడుపుతుంది. ఘటనా స్థలం వద్ద వచ్చే సరికి గుర్తుతెలియని లారీ ఢీకొంది. దీంతో సుబ్బరావమ్మ, చిన్నారి మృతి చెందారు. స్నేహలతకు తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. వేటపాలెం ఎస్ఐ జి. సురేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హవా

ప్రజాశక్తి-పిసిపల్లి

పదో తరగతి ఫలితాల్లో మండల పరిధిలోని అన్ని హైస్కూళ్ల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. పిసిపల్లి జడ్‌పి హైస్కూల్‌లో 85 మంది పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. సిహెచ్.మధుతేజ 580 మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు డి.ఆంజనేయులు తెలిపారు. పిసిపల్లిలోని కెజిబివిలో 34 మంది పరీక్షలకు హాజరు కాగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ బి.సుజాత తెలిపారు. ఎన్.మైథిలి 574 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. గుంటుపల్లిలో 55 మందికి అందరూ పాస్ అయ్యారు. బి.షణ్ముఖ 586 మార్కులు సాధించినట్లు పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎ.పోతులూరయ్య తెలిపారు. పెదఇర్లపాడులో 78 మంది పరీక్షలకు హాజరు కాగా 77 మంది ఉత్తీర్ణత సాధించారు. నేరేడుపల్లిలో 28 మంది పరీక్షలకు హాజరుకాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు అంజలిదేవి తెలిపారు. పెదఅలవలపాడులో 34 మంది హాజరు అందరూ ఉత్తీర్ణత సాధించారు. మురుగుమ్మిలో 8 మంది పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు.

మాట్లాడుతున్న గంటా అంజిబాబు

నేడు షర్మిల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్నికల ప్రచారంలో భాగంగా పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేడు బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని కర్లపాలెం అంబేద్కర్ సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని డిసిసి అధ్యక్షులు గంటా అంజిబాబు తెలిపారు. స్థానిక పటేల్ నగర్లోని ఆయన స్వగృహంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ప్రత్యక్షంగా జనసేన, టిడిపి, పరోక్షంగా వైసిపి కూడా బిజెపి పంచన చేరి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తాయని అన్నారు. కాంగ్రెస్ అవసరం రాష్ట్రానికి, దేశానికి ఉందన్నారు. మతతత్వ మోడీ ప్రభుత్వానికి మద్దతు పలికే రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దేవరాజ్, మైనారిటీ నాయకుడు రాజేష్ ఖాన్, కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు దండు రేణుక, సీనియర్ నాయకులు చింతా బాబురావు పాల్గొన్నారు.

సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు

మతతత్వ పార్టీలను ఓడించండి

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ఆశయమని కాంగ్రెస్ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. తనను అభ్యర్థిగా పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారని తెలిపారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర విభజన తరువాత అధికారంలోకి వచ్చిన ప్రాంతీయ పార్టీలు 10ఏళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాయని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపిని ఎదిరించలేక ప్రాంతీయ పార్టీల నాయకులు మోదీ జపం చేశారని అన్నారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి బలోపేతం అవుతుందని చెప్పారు. తెలంగాణ ఎన్నికల ఫలితాలే నిరదర్శనమని గుర్తు చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు అమలు చేస్తామని కేంద్రంలోని బీజేపీ మోసం చేసిందని అన్నారు. హోదా సాధిస్తామని హామీ ఇచ్చిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాట తప్పి, మడమ తిప్పి చేతులు ఎత్తేశారని పేర్కొన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థల పనుగడ సాగించాలంటే ఇండియా వేదిక బలపడాలని కోరారు.

సురేష్ నామినేషన్‌కు వెళుతున్న వైసిపి శ్రేణులు

సురేష్ నామినేషన్‌కు తరలిన శ్రేణులు

ప్రజాశక్తి - మర్రిపూడి

మర్రిపూడి సర్పంచ్ కదిరి భాస్కరరావు, సీనియర్ వైసీపీ నాయకులు ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కొండేపిలో వైసిపి అభ్యర్థిగా ఆదిమూలపు సురేష్ నామినేషన్ కార్యక్రమానికి వైసిపి కార్యకర్తలు తరలి వెళ్లారు. మర్రిపూడి పంచాయతీ వైసిపి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్లారు. మండలంలోని వివిధ గ్రామాలు నుండి పెద్ద సంఖ్యలో వాహనాల్లో కొండేపికి వెళ్లారు.

అట్టహాసంగా ఏలూరి నామినేషన్

◆ మార్టూరు నుంచి పర్చూరు వరకు భారీ ర్యాలీ

ప్రజాశక్తి - పర్చూరు

జగన్ అక్రమ సంపాదన కోసం రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, అరాచకపాలనను సాగనంపేందుకు, ఆంధ్ర రాష్ట్ర అభివద్ధికి రాబోయే 20 రోజులు చాలా కీలకమని, పర్చూరు నియోజకవర్గంలో చరిత్రలో నిలిచిపోయే మెజార్టీ తీసుకురావాలని బాపట్ల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. వేలాదిమంది అభిమానుల సమక్షంలో సోమవారం వఅశ్రీ అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా భారీగా హాజరైన ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ పదవులను తాను బాధ్యతగా భావిస్తానని అన్నారు. మూడోసారి విజయానికి నామినేషన్ దాఖలు చేస్తున్నామన్నారు. 2019లో ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలు మోసపోయారని అన్నారు. దీని ఫలితంగా రాష్ట్రం 30ఏళ్లు తిరోగమించిందన్నారు. రాష్ట్ర అభివద్ధి కోసమే కూటమి ఏర్పడిందన్నారు. జులై 1న పెన్షన్ నగదు రూ.4 వేలు రాబోయే చంద్రబాబు ప్రభుత్వం లబ్ధిదారుల ఇంటికే అందజేస్తుందన్నారు. 50ఏళ్లు దాటిన వారందరికీ పెన్షన్ మంజూరు చేస్తామని అన్నారు. 18ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ 1500, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, పిల్లలందరికీ అమ్మ ఒడి, ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు.

భారీగా తరలివచ్చిన ప్రజలు

ఎమ్మెల్యే ఏలూరి నామినేషన్‌కు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. పర్చూరు మార్కెట్ యార్డ్ నుండి బొమ్మల సెంటర్ మీదగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. ఏలూరి నామినేషన్‌తో టిడిపి శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపించింది.

అట్టహాసంగా 'అన్నా రాంబాబు' నామినేషన్

భారీగా తరలివచ్చిన జనం

ప్రజాశక్తి - మార్కాపురం

వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు నామినేషన్ సోమవారం అట్టహాసంగా జరిగింది. వైసిపి శ్రేణులు భారీగా తరలివచ్చారు. పట్టణంలోని ఆయన స్వగృహం నుంచి బయలుదేరాడు. సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న తరువాత ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ మీనాకు నామినేషన్ పత్రాలను అందించారు. ఆయన వెంట ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి, మాజీ ఎంఎల్ఎ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎపి ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలిబేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ ఉన్నారు. నామినేషన్ అనంతరం పట్టణంలోని కాలేజి రోడ్డులోని సప్తగిరి లాడ్జి సెంటరు నుంచి వైసిపి శ్రేణులతో ప్రత్యేక వాహనంపై నిలబడి ర్యాలీ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టిడిపి కాలంలో చెప్పుకోవడానికి ఏమీ లేదన్నారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కందుల నారాయణరెడ్డి గురించి ఘాటుగా మాట్లాడారు. ఓడిపోతే చస్తానని చెప్పుకోవడం సరికాదన్నారు.

నామినేషన్ వేస్తున్న అన్నా

ర్యాలీలో అన్నా రాంబాబు

కోలాహలంగా వైసీపీ ర్యాలీ

● వైసిపి అభ్యర్థిగా హనిమిరెడ్డి నామినేషన్ ● తరలివచ్చిన వైసీపీ కార్యకర్తలు

ప్రజాశక్తి - అద్దంకి

వైసీపీ అభ్యర్థి పాణెం చిన్న హనిమిరెడ్డి కుటుంబ సభ్యులతో కలసి స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి టివి సునీల్‌కు సోమవారం అందజేశారు. చిన్న హనిమిరెడ్డి భార్య ఆదిలక్ష్మి చేత కూడా ఒక సెట్టు నామినేషన్ వేయించారు. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులతో పాటు జై భీమ్ రావు భారత్, జాతీయ సమ సమాజం పార్టీ, నవోదయం పార్టీతో పాటు వైసిపి తరపున రెండు నామినేషన్లు మొత్తం ఏడుగురి నామినేషన్‌లు అధికారులకు అందజేశారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సింగరకొండ రోడ్డులోని వైసీపీ కార్యాలయం నుండి భారీ ర్యాలీతో తహశీల్దారు ర్యాలయానికి చేరుకున్నారు. ర్యాలీ సందర్భంగా కార్యకర్తలు, అభిమానుల నడుమ డప్పు వాయిద్యాలతో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. గజమాలతో హనిమిరెడ్డికి రోడ్డు ఇరువైపులా అభిమానులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ముందుగా వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ఇబ్బంది లేకుండా మజ్జిగ, మంచినీరు, భోజనం ఏర్పాట్లు రామనగర్ సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా వైసిపి పనిచేస్తుందని అన్నారు.

నామినేషన్ పతాన్ని అందజేస్తున్న చిన్న హనిమిరెడ్డి

కోలాహలంగా డాక్టర్ గణేష్ నామినేషన్

వైసిపిదే గెలుపన్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

ప్రజాశక్తి - రేపల్లె

వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ నామినేషన్‌ను ఎన్నికల అధికారి, ఆర్డిఓ హేలా షారోన్‌కు సోమవారం అందజేశారు. తొలుత డాక్టర్ గణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పురవీధులన్నీ కార్యకర్తలు, ప్రజలతో నిండిపోయాయి. స్థానిక ఎంపీ క్యాంప్ ఆఫీస్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ర్యాలి నిర్వహించారు. అనంతరం తాలూకా సెంటర్లో జరిగిన బహిరంగ సభలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. పేదల సంక్షేమానికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలే ఆశయంగా వైసిపి విస్తృత ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లటంతో గెలుపు మైలురాయని ఎప్పుడో దాటినట్లు చెప్పారు. వైసిపి గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. డాక్టర్ గణేష్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు సహాయ, సహకారాలు, అండ దండలు తనకు ఉన్నాయని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న వైసిపి అభ్యర్థి డాక్టర్ గణేష్

నామినేషన్ దాఖలు చేస్తున్న నక్కా ఆనందబాబు

టిడిపి అభ్యర్థి ఆనందబాబు నామినేషన్

ప్రజాశక్తి - వేమూరు

టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు. ఆయన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, జనసేన ఇన్‌ఛార్జి ఊస రాజేష్, ఇటీవల టిడిపిలో చేరిన హార్వెస్ట్ ఇండియా విద్యా సంస్థల అధినేత, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ ఎనీ క్రిస్టియన్, డాక్టర్ కత్తెర సురేష్ కుమార్, మాజీ ఎంపీపీ గొట్టిపాటి పూర్ణ కుమారి ఉన్నారు. స్థానిక ఎన్టీఆర్ పురవేదిక నుండి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తల సమూహంతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

స్వామి సమక్షంలో టిడిపిలో చేరిన నరసింహారెడ్డి

స్వామి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - మర్రిపూడి

మండలంలోని వల్లయపాలెంలో కొండేపి ఎంఎల్ఎ డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సమక్షంలో వైసిపి సీనియర్ నాయకులు సన్నపురెడ్డి వెంకట నరసింహారెడ్డి టిడిపిలో సోమవారం చేరారు. ఆనకు టిడిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో నరసింహారెడ్డి టిడిపిలోకి రావడం సంతోషంగా ఉందని స్వామి అన్నారు. సన్నమూరు గ్రామానికి చెందిన నేరెళ్ల ఏడుకొండలు, మంచ వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వర్లు, దేవెళ్ల ముసలయ్య, బత్తుల ఏడుకొండలు, తిరుపతమ్మ 15 కుటుంబాలు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేరెడ్డి నర్సారెడ్డి, మాజీ జెడ్పిటిసి టి నరసింహారావు, సీనియర్ నాయకులు యర్రమోతు శ్రీనివాసులు, రేగుల వీరనారాయణ పాల్గొన్నారు.

మూడు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - బాపట్ల

ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి చామకూరి శ్రీధర్ సోమవారం తెలిపారు. జై భీమ్ రావ్ భరత్ పార్టీ అభ్యర్థి బడుగు భరత్, స్వతంత్ర అభ్యర్థులు వుప్పాల మురళి, మరుప్రోలు చెన్నకేశవరెడ్డి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

బడుగు భరత్ నామినేషన్

సార్వత్రిక సమరం

ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ స్వామి

అట్టహాసంగా గొట్టిపాటి లక్ష్మి నామినేషన్

ప్రజాశక్తి-దర్శి

టిడిపి కూటమి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త లలిత సాగర్ మండల పరిధజలోని రాజంపల్లి వద్ద ముసి సమీపాన ఉన్న శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీగా వెళ్లి తహశీల్దారు కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావుకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు, లలిత సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. గొట్టిపాటి లక్ష్మి గెలుపు కోసం అందరూ కృషి చేయాలన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. గొట్టిపాటి

ఆర్‌ఒకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న గొట్టిపాటి లక్ష్మి

ర్యాలీలో పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

లక్ష్మి మాట్లాడుతూ తమ కుటుంబం 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నట్లు తెలిపారు. తనను గెలిపిస్తే దర్శిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, టిడిపి ఇన్‌ఛార్జి గోరంట్ల రవికుమార్, మాజీ ఇన్‌ఛార్జి పమిడి రమేష్, తెలంగాణ టిడిపి నాయకురాలు జోత్న్న రియాజు, కాపు సంఘం నేత వంగవీటి రాధాకష్ణ, గొట్టిపాటి భరత్, బొట్టుకు రమేష్, మాడపాకుల శ్రీనివాసులు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తిండి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి,కురిచేడు

గ్రామాల అభివద్ధే సిఎం జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని వైసిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. కురిచేడు మండల పరిధిలోని అలవలపాడు, బోధనపాడు గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ్ర పసాద్‌రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సుభక్షంగా ఉన్నారని తెలిపారు. దర్శి నియోజకవర్గ ప్రజలకు గత 20 సంవత్సరాలుగా తమ కుటుంబం సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. తమకు పదవి ఉన్నా లేక పోయినా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవల oదిస్తున్నామన్నారు. జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ తాము ఎప్పుడు ప్రజాసేవలో ఉంటామన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

సార్వత్రిక దర్శి ఎమ్మెల్యేగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వైసిపి ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వీరగంధం కోటయ్య, వైసిపి మండల అధ్యక్షుడు సుబ్బయ్య, జడ్‌పిటిసి నుసుం నాగిరెడ్డి, సర్పంచులు వేమరాజు, ఏలియా, సుబ్బయ్య, మాజీ ఎంపిపి మేరువ సుబ్బారెడ్డి, మేరువ పిచ్చిరెడ్డి, ప్రతాపరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మతోన్మాద బిజెపికి బుద్ధి చెప్పాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొండారెడ్డి

ప్రజాశక్తి -కనిగిరి

దేశ ప్రజల మధ్య చిచ్చు పెడుతూ మతోన్మాద విధానా లను అవలం బిస్తున్న బిజెపికి తగిన ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి తెలిపారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం కనిరి పట్టణ కమిటీ జనరల్ బాడీ సమావేశం పిసి. కేశవరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కూటమిని, దానికి మద్దతుగా నిలిచిన వైసిపి ఓడించాలన్నారు. తమ స్వార్థం కోసం టిడిపి,జనసేన పార్టీలు బిజెపితో పొత్తు పెట్టుకున్నట్లు తెలిపారు. వైసీపీ కూడా బిజెపికి అనుకూలంగా వ్యవహ రిస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం సానుభూతిపరులు సూరసాని తిరుపతమ్మ, సిపిఎం నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి, పిల్లి తిప్పారెడ్డి, ఎస్‌కె. బషీరా, నరేంద్ర, శాంత కుమారి, కొండలరావు, యు. పిచ్చయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

వైసిపిని తరిమికొట్టాలి : స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రజలపై భారాలు మోపుతున్న వైసిపిని తరిమికొట్టాలని టిడిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మర్రిపూడి మండలం సన్నమూరు, గంజి పాలెం, నిమ్మ పురం, అంకేపల్లి వల్లాయపాలెం, రామయ పాలెం, తంగేళ్ల , జగ్గరాజుపాలెం, నరసరాజుపాలెం , అయ్యపు రాజుపాలెం గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్నమూరు లో 25 కుటుంబాలు , అంకేపల్లిలో ఐదు కుటుంబాల వారు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో ముందుకు వస్తున్నారని ఆ పథకాలు ప్రతి కుటుంబానికి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేరెడ్డి నర్సారెడ్డి, నరసింహారావు, శ్రీనివాసరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న డాక్టర్ ఉగ్ర

డాక్టర్ ఉగ్ర నామినేషన్

ప్రజాశక్తి -కనిగిరి

టిడిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆర్ఒ పాలపర్తి జాన్‌ఇర్విన్‌కు కుటుంబ సభ్యులతో కలిసి డాక్టర్ ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెటిఆర్ విద్యాసంస్థల చైర్మన్ కొండూరు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ ఉగ్ర ఈనెల 24న భారీ జన సందోహంతో ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేయనున్నారు.

ఆదిమూలపు సురేష్ నామినేషన్

ప్రజాశక్తి-కొండపి

వైసిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అట్టహాసంగా సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత శిరాయకొండ నుంచి టంగుటూరు మీదుగా కొండపి వరకూ నిర్వహించారు. అనంతరం కొండపి తహశీల్దారు కార్యాలయంలో ఆర్ఒకు నామినేషన్ పత్రాలు అందజేశారు.

ర్యాలీలో పాల్గొన్న ఆదిమూలపు సురేష్

బహిరంగ సభలో మాట్లాడుతున్న ఆదిమూలపు సురేష్

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేద్దామని వైసిపి కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఆదిమూలపు సురేష్ భారీ జనసందోహం మధ్య సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహరంగ సభలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలలో కొండపిలో వైసిపి జెండా ఎగరవేసి జగనన్నకు కానుక ఇద్దామని తెలిపారు. జగనన్న అమలు చేసిన పథకాలు చూసి ప్రజలే ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, వైసిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలపు సురేష్ తనయుడు విశాల్, నియోజకవర్గంలోని అన్ని మండలాల వైసిపి అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న డాక్టర్ దద్దాల

డాక్టర్ దద్దాల నామినేషన్

ప్రజాశక్తి-కనిగిరి

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆర్ఒ జాన్ జాన్ ఇర్విన్‌కు ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపిపి దంతులూరి ప్రకాశం ఉన్నారు. డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఈనెల 25న భారీ జన సందోహంతో ర్యాలీగా వెళ్లి మరో సారి నామినేషన్ దాఖలు చేయనున్నారు.

'పది' ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

'నేతాజీ' విజయకేతనం

ప్రజాశక్తి-మద్దిపాడు

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నేతాజీ హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మొత్తం 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ పాసయ్యారు. ఆరుద్ర అశ్విని 573 మార్కులు, షరాన్ రీహానా 568 మార్కులు, ఎ.చర్ల 565, పి.శ్రావణి 562, పి అభినయ్ 561, పవిత్ర 560 మార్కులు, కె.లాస్య ప్రియ 557, అక్షయ 555 మార్కుల సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ సాయి కిరణ్ తెలిపారు.

'శ్రీ నాగార్జున' విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి- మద్దిపాడు

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీ నాగార్జున స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మొత్తం 30 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా అందరూ పాసయ్యారు. షేక్ మెహతాజ్ 575 మార్కులతో మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మెహతాజ్‌ను పాఠశాల కరస్పాండెంట్ ఎవి. సుబ్బారావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తా చాటిన గోమతి విద్యార్థులు

ప్రజాశక్తి -కనిగిరి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కనిగిరిలోని గోమతి హై స్కూలు విద్యార్థులు సత్తాను చాటారు. కామిరెడ్డి తనుశ్రీ 588, బాలు మహాశ్రీ585 మార్కులు సాధించారు. మొత్తం 47 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, అధ్యాపకులను పాఠశాల కరస్పాండెంట్ బాలు ప్రసాద్ రెడ్డి అభినందించారు.

'జడ్‌పిహెచ్' విద్యార్థుల హవా

ప్రజాశక్తి-సిఎస్.పురం

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని పెద్దరాజు పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన కె.జోత్స్న తేజ 579 మార్కులు సాధించింది. సిఎస్.పురం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన షేక్.అఫ్సాన 567, సి.నాగులవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని జివి.ప్రసన్న 552 మార్కులు సాధించింది.

విద్యార్థుల విజయదుందుబి

మద్దిపాడు : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. లింగంగుంట జడ్‌పిహెచ్ఎస్ స్కూల్ కి చెందిన కోడెల తనూజ 575 మార్కులతో మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఇనమనమెల్లూరు జడ్‌పిహెచ్ఎస్ స్కూల్ కి చెందిన సిహెచ్. సాయి భార్గవ్ 573 మార్కులు సాధించారు.

కొత్తపట్నం విద్యార్థుల సత్తా

కొత్తపట్నం : పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కొత్తపట్నంలో శ్రీ వాణి విద్యానికేతన్ విద్యార్థులు 94.07 శాతం ఉత్తీర్ణత సాధించారు. గమళ్లపాలెం జడ్‌పిహెచ్ఎస్‌లో 47 మందికి గాను 36 మంది ఉత్తీర్ణత సాధించారు. కొత్తపట్నం జడ్‌పిహెచ్ఎస్‌లో 246 మందికి 196 మంది పాసైయ్యారు. అల్లూరు జడ్‌పిహెచ్ఎస్‌లో 34 మందికి గానూ 29 మంది పాస్ అయ్యారు.ఆలూరు జడ్‌పిహెచ్ఎస్‌లో 31 మందికి గానూ 25 మంది పాసయ్యారు. ఈతముక్కలలో 155 గాను 144 మంది, మోటుమాలలో 21 మందికి గాను 15 మంది, కెజీబీవీలో 37 గాను 34 మంది ఉత్తీర్ణత సాధించారు.

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

పదో తరగతి పరీక్ష పలితాల్లో ఉప్పుగుండూరులోని సరస్వతి హైస్కూల్ విద్యార్థులు ప్రభజనం సృష్టించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎన్. నాగభూషణం తెలిపారు. కె.భార్గవి 589 మార్కులు, దావర్ల లీలానాగదుర్గ 572 మార్కులు, కొమ్మాలపాటి పూజిత 567 మార్కులు , విన్నకోట విమలఆష్య 566 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ నాగభూషణం, ఉపాధ్యాయులు అభినందించారు.

సాయివిద్యానికేతన్ విద్యార్థుల హవా

పాదర్తి ప్రసన్నలక్ష్మి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అమ్మనబ్రోలులోని సాయి విద్యానికేతన్ విద్యార్థులు హవా చాటినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఆళ్ల సాంబశివరావు తెలిపారు మొత్తం 26 మంది పరీక్షకు హాజరు అందరూ ఉత్తీర్ణత సాధించారన్నారు. పాదర్తి ప్రసన్నలక్ష్మి 589 మార్కులు, పోకూరి జ్ఞానప్రసూన 587 , లక్ష్మీపూజశ్రీ 584 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఆళ్ల సాంబశివరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్‌విఐ హైస్కూల్ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత

శ్రీవర్షిత

పదవ తరగతి పరీక్షా పలితాల్లో ఉప్పుగుండూరులోని రాజమ్మ విద్యావాణి హైస్కూల్ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ డి. వెంకాయమ్మ, డైరెక్టరు డాక్టర్ జి. సుబ్బారావు తెలిపారు. పరీక్షలకు మొత్తం 28 మంది హాజరు అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. జె. శ్రీవర్షిత 586 మార్కులు, కె.విజ్జేష్ 585 మార్కులు సాధించినట్లు తెలిపారు. మరో 16 మంది 500పైగా సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు అభినందించారు.

విజ్ఞానభారతి హైస్కూల్ హవా

పదో తరగతి పరీక్షా పలితాల్లో అమ్మనబ్రోలులోని విజ్ఞానభారతి హైస్కూల్ విద్యార్థులు హవా చాటినట్లు ఆపాఠశాల కరస్పాండెంట్ జమీర్ తెలిపారు. పరీక్షల మొత్తం 10 మంది హాజరు కాగా అందరూ పాసైనట్లు ఆయన తెలిపారు. సయ్యద్ బీబిజాన్ 575 మార్కులు, కె.పల్లవి 559 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ జమీర్, ఉపాధ్యాయులు అభినందించారు.

గురుకుల పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

నందిని

పదో తరగతి పరీక్షా పలితాల్లో అమ్మనబ్రోలులోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. శైలజా ప్రియదర్శిని తెలిపారు. పరీక్షలకు మొత్తం 79 మంది హాజరు కాగా అందరూ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. ఎం. నందిని 584 మార్కులు, జి.నాగమణి 580 ,బి శిరీషా బాయి 579 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల అద్భుత ఫలితాలు

కళ్యాణకుమార్ రెడ్డి

పదో తరగతి పరీక్షా పలితాల్లో ఉప్పుగుండూరులోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత పలితాలు సాధించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, డైరెక్టరు వి.లక్ష్మీభవాణి, సత్య నారాయణ తెలిపారు. పరీక్షకు మొత్తం 82 మంది హాజరు కాగా అందరూ ఉత్తీర్ణ సాధించినట్లు తెలిపారు. కొనసం కళ్యాణకుమార్ రెడ్డి 593 మార్కులు, ఆవుల నవ్యశ్రీ, గోరంట్ల బాల వెంకటసాయి 592 మార్కులు సాధించినట్లు తెలిపారు. అల్లంనేని వెన్నెల, తాళ్లూరి రమ్య, కుక్కల వెంకటసాయి శివతేజ ప్రతాప్ రెడ్డి 591, మార్కులు సాధించినట్లు తెలిపారు.

మోడరన్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

బెస్లి మార్గరేట్

పదోతరగతి పరీక్షా ఫలితాల్లో తిమ్మసముద్రం మోడరన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యాంసన్ తెలిపారు. పరీక్షలకు మొత్తం 15మంది హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. బెస్లి మార్గరేట్ 569 మార్కులు, సుజిత 565 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

సిరివెన్నెల

పదో తరగతి పరీక్ష పలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. నిడమానూరు హైస్కూల్‌లో 77 మందికి 58 మంది ఉత్తీర్ణత సాధించారు. మహమ్మద్ షఫీ అలామ్ 574 మార్కులు సాధించారు. పోతవరంలో 22 మందికి 19మంది ఉత్తీర్ణత సాధించారు. కీర్తన 550 మార్కులు సాధించింది. అమ్మనబ్రోలు హైస్కూల్‌లో 58మందికి 56 మంది పాసయ్యారు. ఎం సుమియోన్ 556 మార్కులు సాధించింది. మాచవరంలో 30 మందికి 29 మంది పాసయ్యారు. కె.సుమశ్రీ 587 మార్కులు సాధించింది. నాగులుప్పలపాడులో 48 మందికి 38మంది పాస్ అయ్యారు. డి.శ్రావణి 560 మార్కులు సాధించింది. ఉప్పుగుండూరులో 64 మందికి 54 మంది పాస్ కాగా యెడ్లూరి సిరివెన్నెల 561 మార్కులు సాధించింది. ఈదుమూడిలో 16 మందికి 11మంది పాస్ కాగా పి.నందిని 494 మార్కులు సాధించింది. వినోదరాయినిపాలెంలో 19 మందికి18 మంది పాస్ కాగా రాజ్యలక్ష్మి 541 మార్కులు సాధించింది. కనపర్తిలో 35 మందికి 33మంది పాస్ కాగా సంగీత 532 మార్కులు సాధించింది. చేకూరపాడులో 15 మందికి గానూ అందరూ పాసైయ్యారు. నాగజ్యోతి 529 మార్కులు సాధించింది. తిమ్మసముద్రంలో 25 మందికి 20 పాస్ కాగా యశ్వణి 507 మార్కులు సాధించింది. మద్దిరాలపాడులో 23 మందికి 16మంది పాస్ కాగా ప్రభు కిషోర్ 537 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఆక్రిడ్జ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

కె.సాయికీర్తి

పదవ తరగతి పరీక్షా పలితాల్లో నాగులుప్పలపాడులోని ఆక్రిడ్జ్ పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆపాఠశాల కరస్పాండెంట్ బాలకష్ణ తెలిపారు. 12 మంది పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కె.సాయికీర్తి, కె. వెంకట భవాణిహన్విత 582 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

సత్తాచాటిన కొండపి మండల విద్యార్థులు

ప్రజాశక్తి-కొండపి

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కొండపి మండలం కె.ఉప్పలపాడు లోని పాపారావు హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. 85 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. రేణమాల రేణి 595 మార్కులు సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ శశిర్ అభినందించారు.

సహజానంద హై స్కూల్ లో...

కొండపి మండలం పెట్లూరులోని సహజానంద హై స్కూల్ లో 97 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 96 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ అడ్డాల శ్రీనివాసరావు తెలిపారు. సిహెచ్ నిరీక్షణ్ 590 మార్కులు, నవ్య 587, యం.మనోజ్ 587, కె.అమృత 585 మార్కులు సాధించినటు ఆయన తెలిపారు.

శాంతినికేతన్ విద్యార్థుల హవా

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కొండపిలోని శాంతినికేతన్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. మొత్తం 59 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 58 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎం.తేజేశ్వర్‌రెడ్డి 589, సాయిచరణ్‌రెడ్డి 582 మార్కులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ మలసాని హరినాథ్ తెలిపారు.

హ్యాపీకిడ్స్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కొండపి కామేపల్లి రోడ్డులోని హ్యాపీకిడ్స్ స్కూల్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ తెలిపారు. మొత్తం 33 మంది పరీక్షలకు హాజరు కాగా అందరూ పాసైనట్లు తెలిపారు. పివి. రవీంద్రకు 580 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.

గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కొండపి గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. మొత్తం 77 మంది విద్యార్థునులు పరీక్షకు హాజరు కాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. జి.శశిరేఖ 566, పి.సాయిపూజిత 564 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షకు 95 మంది హాజరు కాగా 86 మంది ఉత్తీర్ణత సాధించారు. కె.మనోహర్ 530 మార్కులు సాధించారు. పెట్లూరు హైస్కూల్‌లో 19 మంది పరీక్షలకు హాజరు కాగా 18 మంది ఉత్తీర్ణ సాధించారు. బి.వినీల 527 మార్కులు సాధించింది. నేతివారిపాలెం హై స్కూల్‌లో 21 మంది గాను 16 మంది ఉత్తీర్ణ సాధించారు. బి.రాజ్‌కుమార్ 547 మార్కులు సాధించారు. ముప్పవరం హై స్కూల్‌లో 18 మందికి 14 మంది ఉత్తీర్ణత సాధించారు. వి.దత్తకుమారి 506 మార్కులు సాధించింది. వెన్నూరు హైస్కూల్‌లో 43 మంది పరీక్షలకు హాజరు కాగా 37 మంది ఉత్తీర్ణత సాధించారు. వై.అఖిల్ 531 మార్కులు సాధించారు. కె.ఉప్పలపాడు హైస్కూల్‌లో 27మంది గాను 27 మంది ఉత్తీర్ణత సాధించారు. పి.శ్రీవర్షిత 561 మార్కులు సాధించింది.పెదకండ్లగుంట హైస్కూల్‌లో 31 మంది పరీక్షలకు హాజరు కాగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎ.కార్తీక్‌కు 557 మార్కులు సాధించాడు.

ఐదు శాతం రిబేట్‌ను వినియోగించుకోవాలి

కమిషనర్ జస్వంతరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఈ ఆర్థిక సంవత్సరం 2024..25కు సంబంధించి ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్ను ఈ నెలాఖరులోపు ముందస్తుగా చెల్లించిన వారికి ప్రభుత్వం ఐదుశాతం రిబేట్ ఇస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం జస్వంతరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఐదుశాతం రాయితీని వినియోగించుకొని ఇప్పటి వరకు సుమారు 7వేలమంది రూ.4.31కోట్లు పన్నులు కార్పొరేషన్‌కు జమచేశారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐదుశాతం రాయితీని వినియోగించుకున్న వారు సుమారు 16 వేల మంది రూ.10కోట్లు జమ చేశారని తెలిపారు. ఐదుశాతం రాయితీ అవకాశం ఈనెలాఖరు వరకు మాత్రమే ఉన్నందున ప్రజలు సద్వినియోగించుకోవాలని, నగర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. సెలవు రోజుల్లో కూడా కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి పన్నులు కట్టించుకుంటున్నామని పేర్కొన్నారు.

పోటెత్తిన నామినేషన్లు

- ఒంగోలు పార్లమెంట్‌కి 4..
- అసెంబ్లీలకు 38 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సోమవారం నామినేషన్లు పోటెత్తాయి. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గానికి 4 నామినేషన్లు, జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు 38 మొత్తం 42 నామినేషన్లు దాఖలయ్యాయి. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గానికి టిడిపి ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాగుంట గీతాలత తరపున నాయకులు నామినేషన్ పత్రాలను అందజేశారు. జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాలకు 38 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారు. యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గానికి వైసిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ వారి నామినేషన్లు దాఖలు చేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి బూదాల అజితరావు నామినేషన్లు వేశారు. దర్శి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి వైసిపి అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి నామినేషన్ వేశారు. సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గానికి వైసిపి అభ్యర్థి మేరుగు నాగార్జున, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి వైసిపి అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు బాలినేని ప్రణీత్ రెడ్డి వారి నామినేషన్లను వేశారు. కొండపి అసెంబ్లీ నియోజకవర్గానికి వైసిపి అభ్యర్థులు ఆదిమూలపు సురేష్, ఆదిమూలపు విశాల్ నామినేషన్లు దాఖలు చేశారు. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి వైసిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ సైదా, టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, నామినేషన్లు వేశారు. గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులు వీరారెడ్డి ఉషారాణి, పర్చినేని వెంకటేశ్వర్లు, వరికుంట్ల ప్రసాద్, ఒట్టిపోతుల ఓబులేషు, టిడిపి అభ్యర్థి ముత్తుముల పుష్పలీల వారి నామినేషన్లు దాఖలు చేశారు. కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ, టిడిపి అభ్యర్థులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నామినేషన్లను దాఖలు చేశారు.

సమర్థ్ యాప్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

'సమర్థ్' మొబైల్ యాప్ ప్రారంభం

సార్వత్రిక ఎన్నికల వేళ స్మార్ట్ అండ్ క్విక్ పోలీసింగ్ కోసం 'సమర్థ్' మొబైల్ యాప్‌ను జిల్లా ఎస్‌పి వకుల్‌జిందాల్ సోమవారం బాపట్లలో ప్రారంభించారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

'శ్రీగాయత్రి' స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శివాని

పదోతరగతి పరీక్షా ఫలితాలలో శ్రీగాయత్రి గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వై.శివాని 584 మార్కులు సాధించారు. ఎన్.ప్రణవ్ 581, బి.రుచితేశ్వరి 578 మార్కులు తెచ్చుకున్నారు. మొత్తం 34 మంది విద్యార్థులలో 550 మార్కులకు పైగా పది మంది, 500 మార్కులకు పైగా 18 మంది సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ రామలక్ష్మి ప్రిన్సిపల్ జగదీష్ అభినందించారు.

'నారాయణ' విద్యార్థికి 593 మార్కులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తేజను అభినందిస్తున్న సౌజన్య

పదోతరగతి పరీక్షా ఫలితాలలో నారాయణ పబ్లిక్ స్కూల్ విద్యార్థి కె.తేజ నరసింహాచౌదరి 593 మార్కులు సాధించి.. ప్రథమ స్థానంలో నిలిచారు. మొత్తం పాఠశాలలో 123 మంది పరీక్షకు హాజరుకాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ కొల్లా సౌజన్య, ప్రిన్సిపల్ వి.విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తేజనరసింహాచౌదరిని అభినందించారు.

ఆమంచి అరాచకాలు అడ్డుకోండి

ఈసీకి ఫిర్యాదు చేసిన జర్నలిస్టు నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ముఖేష్‌కుమార్ మీనాకు ఫిర్యాదు ఇస్తున్న నాగార్జునరెడ్డి

చీరాల నియోజకవర్గంలో ఆమంచి కృష్ణమోహన్ అరాచకాలను అడ్డుకోవాలని తనకు ప్రాణ రక్షణ కల్పించాలని, ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు అన్ని విధాలా చర్యలు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాను ఆయన కార్యాలయంలో స్వయంగా కలిసి ఫిర్యాదు చేసినట్లు జర్నలిస్టు యస్.నాగార్జున రెడ్డి తెలిపారు. గత దశాబ్ద కాలంగా అధికార పార్టీల పక్షాన చేరి వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రశ్నించిన సామాన్యులు, జర్నలిస్టులపై హత్యా ప్రయత్నాలకు పాల్పడుతూ ఆమంచి అరాచకం సృష్టిస్తున్నారని సదరు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా ఆమంచి కృష్ణమోహన్ అవినీతి అక్రమాలు బహిర్గతం చేసిన తనపై కక్షగట్టి కొంతమంది పోలీసు అధికారుల సహకారంతో తనపై పలుమార్లు హత్యా ప్రయత్నాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సుమారు 15 సార్లు భౌతిక దాడులకు చేయడం జరిగిందని ఈసీ ముఖేష్ కుమార్ మీనాకు నాగార్జునరెడ్డి తెలిపారు. ఎలక్షన్ కమిషనర్‌ను కలిసిన వారిలో సెక్రటేరియట్ జర్నలిస్టు జూపూడి గురుకాంత చారి కూడా ఉన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీల నుండి నివేదిక తెప్పించుకొని తగు చర్యలు చేపడతామని ఎలక్షన్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు నాగార్జునరెడ్డి తెలిపారు.

మాగుంట విజయ్‌రెడ్డికి ఘన నివాళి

నివాళులర్పించిన ప్రకాశం జిల్లా నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విజయ్ (ఫైల్)

విజయ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు కీర్తిశేషులు మాగుంట సుబ్బరామరెడ్డి, మాగుంట పార్వతమ్మ కుమారుడు మాగుంట విజయ్ రెడ్డి (విజయ్‌బాబు) భౌతిక కాయానికి ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు నేతలు ఘన నివాళి అర్పించారు. మాగుంట విజయ్ రెడ్డి అనారోగ్యంతో సోమవారం ఉదయం నెల్లూరు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. తొలుత ఒంగోలు రాంనగర్ 2వ లైన్‌లోని మాగుంట శ్రీనివాసులు రెడ్డి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాగుంట విజయ్ రెడ్డి భౌతిక కాయాన్ని నెల్లూరు నగరం సరస్వతీ నగరంలోని మాగుంట సుబ్బరామరెడ్డి నివాసంలో ఉంచగా జిల్లాకు చెందిన టిడిపి నేతలు అయినాబత్తిని ఘనశ్యామ్, బెల్లం సత్యనారాయణ, తాతా ప్రసాద్, పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ కండే శ్రీనివాసులు, ఆత్మకూరి బ్రహ్మయ్య, రాయపాటి సీత పలువురు సందర్శించి నివాళులు అర్పించారు. ఒంగోలు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని వారు కలిసి సానుభూతిని తెలియజేశారు.

వెలిగొండ పూర్తి చేయకుండా

ఇన్నాళ్లూ గాడిదలు కాశారా?

- వైసిపి, టిడిపి దొందూదొందే..
- న్యాయ యాత్రలో ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలో మాట్లాడుతున్న షర్మిల

'వెలిగొండ ప్రాజెక్ట్ వైఎస్ఆర్ కట్టాలని అనుకున్న ప్రాజెక్ట్.. 60 శాతం వైఎస్ఆర్ హయాంలో పూర్తి చేశారు. తర్వాత చంద్రబాబు హయాంలో ప్రాజెక్ట్ పూర్తి చేయలేక పోయారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబును విమర్శించారు. అధికారంలోకి వచ్చాక 6 నెల్లలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని చెప్పారు. ఐదేళ్ల అధికారం అనుభవించి తట్టెడు మట్టి తీయలేదు. వెలిగొండ పూర్తి చేయకుండా ఇన్నాళ్లూ గాడిదలు కాశారా? వైఎస్ఆర్ వారసులు వీళ్లా? సాగునీరు లేదు.. తాగునీరు లేదు.. గుక్కెడు నీళ్ల కోసం ప్రజలు అల్లాడుతున్నారు.' అని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏపి న్యాయ యాత్ర కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెంలోని వినుకొండ రోడ్‌లో షర్మిల సోమవారం రోడ్‌షో నిర్వహించారు. అంతకు ముందు వైఎస్.షర్మిలకు కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఇండియా వేదిక ద్వారానే దేశానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ల్యాండ్, శాండ్ మాఫియాకు ఏపీ కేంద్రమైందన్నారు.

మళ్లీ బిజెపికి గులాంగిరీ చేయడానికా?

వైసిపి తీరుపై షర్మిల ఆవేశపూరితంగా మాట్లాడారు. 'దేనికయ్యా మీరు సిద్ధం.? మెగా డిఎస్‌సి అని చెప్పి దగా చేసేందుకా.? ధరల స్థిరీకరణ నిధి అని చెప్పి రైతులను మోసం చేసేందుకు సిద్ధమా.? రైతులకు మద్దతు ధరలు చేస్తామని చేయకపోవడానికి సిద్ధమా.? మళ్లీ బిజెపికి గులాంగిరి చేయడానికి సిద్ధమా.. మళ్లీ కోట్ల రూపాయలు ప్రజలపై అప్పు మోపడానికి సిద్ధమా..? అని నిలదీశారు.

ఈయన చెత్త అని వీళ్లే ఒప్పుకున్నారు..?

మంత్రి సురేష్‌ను ఉద్దేశించి.. షర్మిల మాట్లాడుతూ యర్రగొండపాలెం ఎమ్మెల్యే బాగా సంపాదించాడంట కదా.. అన్ని కమీషన్లూ ఈయనవే అంట కదా.. మొత్తం దోచేశారు అంట కదా.. ఈయన మంచోడు అయితే ఇక్కడ నుంచి ఎందుకు మార్చారు? మన ఇంట్లో చెత్త ఉంటే అవతల వేస్తాం.. ఈయన చెత్త అని వీళ్లే ఒప్పుకున్నారు కదా. ఇలాంటి చెత్తలకు, చెత్త పార్టీలకు ఓటు వేయడం అవసరమా.? అని షర్మిల ప్రశ్నించారు.

బూదాల అజితారావును ఎమ్మెల్యేగా, ఈదా సుధాకరరెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బూదాల అజితారావు, ఈదా సుధాకరరెడ్డి, చిలకా అనిల్, బాల కృష్ణారెడ్డి, రువ్వల శ్రీను, సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు.

వైసీపీ, టీడీపీ దొందూదొందే..

పెద్దదోర్నాల: రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్షమైన టిడిపి కేంద్రంలోని బిజెపితో దోస్తీ చేస్తున్నాయి... వైసీపీ, టీడీపీ దొందూ దొందే అని ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. న్యాయ యాత్ర సోమవారం పెద్దదోర్నాల చేరింది. ఈ సందర్భంగా రోడ్‌షోలో షర్మిల మాట్లాడారు. టిడిపి, బిజెపి, జనసేనల కలయిక ఒక ట్రయాంగిల్ లవ్ స్టోరీని తలపిస్తోందన్నారు. బిజెపి అంటే బాబు, జగన్, పవన్ ముగ్గురే అని అన్నారు. ఈ మూడు పార్టీల్లో ఏ పార్టీకి ఓటు వేసినా అది బిజెపికే చేరుతుందన్నారు. మీ ఓటు డ్రైనేజీలో వేసినట్లు అవుతుందని, ప్రజలందరూ దయచేసి ఆలోచించుకోవాలని కోరారు.

గేట్లు కూడా పెట్టలేని ప్రభుత్వం

చీమకుర్తి: మల్లవరం ప్రాజెక్టులో కొట్టుకుపోయిన గేట్లు కూడా పెట్టలేని రాష్ట్ర ప్రభుత్వాన్ని సాగనంపాలని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే కమీషన్ల కింగ్ అని, వసూళ్లరాజా అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో డబ్బులు పెట్టి ఓట్లు కొనుగోలు చేయడానికి వస్తారని, ఆ డబ్బులు దోచుకున్న డబ్బులేనన్నారు. డబ్బులు తీసుకొని ఓట్లు కాంగ్రెస్‌కు వేయాలన్నారు. వేదిక అసెంబ్లీ అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజ్, బాపట్ల ఎంపీ అభ్యర్థి జెడి శీలంను గెలిపించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్‌కె మాబు మాట్లాడుతూ బిజెపి రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిందని పేర్కొన్నారు. వైసిపి చేతులెత్తేసి మోదీ ప్రభుత్వం ముందు మోకరిల్లిందని విమర్శించారు. టిడిపి ఎన్‌డిఏలో చేరి బిజెపికి కొమ్ముకాస్తోందన్నారు. కార్యక్రమంలో సంతనూతలపాడు కాంగ్రెస్ అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల సుబ్బారావు, సిపిఐ నాయకులు సింగరకొండ, మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు మాట్లాడారు. భారీ సంఖ్యలో మహిళలు తరలివచ్చారు.

ర్యాలీలో పాల్గొన్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

సిపిఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి-చీమకుర్తి

రాబోయే ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. సోమవారం స్థానిక స్టేట్ బ్యాంక్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా, మండలాల నాయకులు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు ఎస్‌కె.మాబు, జె.జయంతిబాబు, పూసపాటి వెంకటరావు, బంకా సుబ్బారావు, ఉబ్బా ఆదిలక్ష్మి, తుబాటి శ్రీకాంత్, పమిడి వెంకటరావు, కాలం సుబ్బారావు, నెరుసుల వెంకటేశ్వర్లు, పల్లాపల్లి ఆంజనేయులు, కె చిన్నపురెడ్డి, కిలారి పెద్దబాయి పాల్గొన్నారు.

నామినేషన్ వేస్తున్న అజితారావు

కాంగ్రెస్ అభ్యర్థిగా అజితారావు నామినేషన్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కాంగ్రెస్ పార్టీ యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థిగా బూదాల అజితారావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్ళి సోమవారం నామినేషన్ వేశారు. ఈ సంధర్భంగా బూదాల అజితారావు మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉండి దేశానికి, రాష్ట్రానికి ఏమి చేసిందని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బహుమతులు అందజేస్తున్న డాక్టర్లు శాంతకుమారి, వంశీకృష్ణ

ఘనంగా బాలసంస్కార కేంద్రాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం పల్లెపాలెం గ్రామంలో శ్రీరామ్ బాలసంస్కార కేంద్రాల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కొత్తపట్నం దక్షిణ పల్లెపాలెంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా దుగ్గరాజపట్నం మెరైన్ సీఐ రేవు కిషోర్ కుమార్ విచ్చేశారు. విద్య వైద్య రంగాలలో డాక్టర్ వంశీకష్ణ చేస్తున్న విశేష సేవలను కొనియాడి గ్రామస్తులందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఉన్నటువంటి మూడు ప్రభుత్వ పాఠశాలలకు అనుబంధంగా ఏర్పాటు చేసినటువంటి ఈ మూడు బాలసంస్కార కేంద్రాలో సుమారుగా 100 మంది చిన్నారులకు మంచి విద్యా బోధన చేస్తున్న టీచర్లను చాపల కోటేశ్వరరావు అభినందించారు. కార్యక్రమంలో శ్రీరామ్ హాస్పిటల్ డాక్టర్ శాంతకుమారి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్‌బాబు, నేత్ర వైద్యురాలు డాక్టర్ మహిత మాట్లాడారు. కార్యక్రమంలో హాజరు, మెరిట్ , క్రమశిక్షణ, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బాల సంస్కార కేంద్రాల సూపెర్వైజర్ చాపల వినుకొండయ్య, మహేంద్ర కుమార్‌వర్మ, టీచర్స్ సంధ్యశ్రీ, ఝాన్సీ, ఎస్తేర్ రాణి, గ్రామ కాపులు తమ్ము వెంకటేశ్వర్లు, సైకం పోతురాజు గార్లు, గ్రామ పెద్దలు పిన్ని వెంకటేశ్వర్లు, చిరంజీవి, బంగారయ్య, హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, సూపర్వైజర్ శ్రీనివాసులు, పున్నయ్య పాల్గొన్నారు.

'పది'లో ప్రైవేట్ విద్యార్థుల ప్రతిభ

- విద్యాలయాల వద్ద పండుగ వాతావరణం
- బాణాసంచా కాల్చి యాజమాన్యాల సంబరాలు

విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం స్కూల్ నిర్వాహకులు

పేస్ ఒలింపియాడ్ విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పదో తరగతి పరీక్షా ఫలితాలలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. పదో తరగతి ఫలితాలు విడుదల కావటంతో ఆయా పాఠశాలల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించటంతో పాఠశాలల యాజమాన్యాలు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

పేస్ ఒలింపియాడ్‌కు జిల్లా ఫస్ట్

ఒంగోలు రైల్వే స్టేషన్ రోడ్డులోని పేస్ ఎన్ఆర్ ఒలింపియాడ్ స్కూలు విద్యార్థి 600కి 595 మార్కులతో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో డైరెక్టర్ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థులు ఉత్తమ మార్కులతో జిల్లా మొదటి స్థానం, నగరంలో ఫస్ట్ ప్లేస్‌లో నిలిచారన్నారు. తమ విద్యార్థిని శ్రీజ 595 మార్కులు సాధించటం సంతోషంగా ఉందన్నారు. 590 కి పైగా మార్కులను ముగ్గురు. 580 పైగా మార్కులను 13 మంది. 570కి పైగా 17 మంది, 560కు పైగా 25 మంది సాధించారన్నారు. 550 కి పైగా 39 మంది. 500 కు పైగా 55 మంది సాధించి పాఠశాల కీర్తిని పెంచారన్నారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. తమకు వెన్నంటి నిలిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

భాష్యం విద్యార్థుల ప్రభంజనం

భాష్యం విద్యాసంస్థలు ఒక ప్రభంజనాన్ని సష్టించాయి. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జి శ్రీకృష్ణ గణేష్ మాట్లాడుతూ భాష్యం విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధికంగా 597 మార్కులతో ప్రథమస్థానంలో నిలిచారన్నారు. ప్రకాశం జోన్‌లో అత్యధికంగా జి.శతి 592 మార్కులు, 591 మార్కులతో పి.రంగ నవనీత్ 591 మార్కులు, 591 మార్కులతో జి.సాయిజస్వంత్ 591 మార్కులు సాధించారు. మాదాల కార్తికేయ 589 మార్కులు సాధించారన్నారు. 590 మార్కులకు పైగా ముగ్గురు, 580కి పైగా 27 మంది, 55ఏ మార్కులకు 125 మంది, 500 పై గా 245 మంది సాధించారన్నారు. గణితంలో నూటికి 100 39 మంది, సైన్స్‌లో నూటికి నూరు 17 మంది, సోషల్‌లో నూటికి నూరు 8 మంది సాధించారన్నారు. పరీక్షకు హాజరైన ప్రతి ఇద్దరిలో ఒకరు 500 సాధించారన్నారు. ఇంతటి అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులు, కృషి చేసిన ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బందిని జోనల్ ఇన్‌చార్జి శ్రీకష్ణ గణేష్ అభినందనలు తెలియజేశారు.

అపెక్స్ హైస్కూల్ జయకేతనం

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అపెక్స్ స్కూలు విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. 588 మార్కులను ఇద్దరు, 580 పైగా మార్కులను ఐదుగురు, 570 పైగా మార్కులను 15 మంది, 560 పైగా మార్కులను 24 మంది, 550 పైన మార్కులను 35 మంది, 500 పైగా మార్కులను 94 మంది సాధించారన్నారు. పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో పాఠశాల కరస్పాండెంట్ కె. శివకోటి రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, కృషిచేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

నిర్మల విద్యార్థుల విజయభేరి

10వ తరగతి పరీక్షా ఫలితాలలో నిర్మల హైస్కూలు విద్యార్థిని విద్యార్థులు విజయ మ్రోగించారు. విద్యార్థిని షేక్. దిల్షాదా భాను 600కి 594 మార్కులు, ఆళ్ళ మనోజ్ఞ 593 మార్కుఉల, చెన్నుపాటి ధాత్రి చౌదరి 590 మార్కులు సాధించారు. 590కి పైగా మార్కులను ముగ్గురు, 580కి పైగా మార్కులను 16 మంది,570కి పైగా మార్కులను 30 మంది, 560కి పైగా మార్కులను 44 మంది, 550కి పైగా 50 మంది, 500కి పైగా మార్కులను 104 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఈ సందర్భంగా స్కూల్‌లో జరిగిన అభినందన సభలో విద్యార్థిని, విద్యార్థులను స్కూల్ గౌరవ సలహాదారు నల్లూరి నిర్మల హరిబాబు, స్కూలు డైరక్టర్ నల్లూరి సురేంద్ర, ప్రిన్సిపల్స్ దొడ్డాల శ్రీనివాస్, శీలం విక్టర్ పాల్, నీలిశెట్టి పద్మజ, ఉపాధ్యాయులు అభినందించారు.

కేరళ హైస్కూల్ విద్యార్థుల జయభేరీ

పదో తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక కోట వీధిలోని కేరళ హైస్కూల్ విద్యార్థులు జయభేరీ మోగించారు. ఎమ్ . భరత్ సాయి వంశీ 586 మార్కులు, ఈ సుమిత్ర – 584 మార్కులు, వి. రీహిత – 583 మార్కులు, కె లక్షిత – 577 మార్కులు, జి. యశ్వంత్ గుప్తా – 571 మార్కులు, వి దీపిక – 517 మార్కులు సాధించారు. 550కి పైగా మార్కులు సాధించిన వారు 24 మంది, 500 కి పైగా మార్కులను 35 మంది సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు, సహకరించిన ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ సిబి మైఖేల్ ప్రత్యేకంగా అభినందించారు.

గురుదత్త విద్యార్థులకు ఉత్తమ మార్కులు

పదో తరగతి పరీక్షా ఫలితాలలో గురుదత్త విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. శ్రీ గురుదత్త విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధికంగా 584, 576, 571, 571, 571 మార్కులతో మరోసారి ఉత్తమ మార్కులు అందుకున్నారు. కలువ పూర్ణ చంద్ర 584 మార్కులు, గడ్డం తేజశ్రీ 576 నూకతోటి యశస్విని 571, బొల్లా తిరుమలరావు 571, యల్లవుల అరవింద్ రెడ్డి 571, అన్నపునేని రాహుల్ 569, గాలి జగన్ మోహన్ రెడ్డి 566, ఉప్పుటూరి అభిలాష్ 566, చేజర్ల దుర్గేశ్వర్ 565, కొండ శ్రీనందిని 565, మద్దసాని శ్రీ మణికంఠ 560 మార్కులు సాధించారు. 560 పైగా మార్కులను 11 మంది, 550 పైగా మార్కులను 15, 540కి పైగా మార్కులను 20 మంది, 530 పైగా మార్కులను 25 మంది, 520 పైగా మార్కులను 27 మంది, 510 పైగా మార్కులను 32, 500 పైగా మార్కులను 38 మంది విద్యార్థులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు విద్యాసంస్థల ఛైర్మన్ సల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఇఒ నల్లూరి జయప్రకాశ్ నారాయణ్ అభినందనలు తెలియజేశారు.

ఆంధ్ర హైస్కూలు విద్యార్థుల ప్రతిభ

పదో తరగతి ఫలితాలలో స్థానిక సత్యనారాయణపురం ఆంధ్ర హైస్కూలు విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఎం. అఖిల్ సాయి 586 మార్కులు, ఎస్. భవ్య శ్రీ 582 మార్కులు, టి.బేబీ సాత్విక 579 మార్కులు, ఏ.దీపిక 573 మార్కులు, బి. దేవీచరణ్ 572 మార్కులు, ఎస్.భార్గవి 572 మార్కులు అందుకున్నారు. 550 పైగా మార్కులను 18 మంది, 500 పైగా మార్కులను 37 మంది సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్కిడ్స్ విద్యార్థులకు అత్యుత్తమ మార్కులు

పదో తరగతి ఫలితాలలో సత్తా చాటిన ఆర్కిడ్స్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. గేరా అభిద్న 591 మార్కులతో ప్రతిభను కనపరిచారు. 591 మార్కులు సాధించిన గేరా అభిద్న ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గేరా అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ ఎం శ్రీదేవి రెడ్డి, షేక్ మస్తాన్ వలి, ఎన్ కోటి స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న 'ఆంధ్రా' కరస్పాండెంట్

విద్యార్థులను అభినందిస్తున్న అపెక్స్ కరస్పాండెంట్

విద్యార్థులను అభినందిస్తున్న నిర్మల హైస్కూల్ ఉపాధ్యాయులు

'ప్రభుత్వ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చీమకుర్తి

గోపి

ఎస్ఎస్‌సి పరీక్షా ఫలితాలలో దేవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గోపి 600 మార్కులకు 585 మార్కులు సాధించాడు. గోనుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కుంచాల యామిని 553 మార్కులు సాధించింది. స్థానిక గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థి హనుమంతు 540 మార్కులు సాధించాడు.